Shri T.K. Ramachandran (IAS), Secretary, MoPSW, virtually graced the Skill Development Conclave 2025 along with Shri R. Lakshmanan (IAS), JS Ports, held at Visakhapatnam. The event brought together policymakers, maritime leaders, academia and youth to deliberate on strategies for strengthening skill development, fostering industry–academia collaboration and promoting innovation-driven growth. The Conclave also set the stage for the upcoming India Maritime Week 2025, which will be held from 27th to 31st October,

# వీపీఏలో వైజాగ్ స్కిల్ సెయిల్-2025






**విశాఖపట్నం జననేత న్యూస్:** వైజాగ్ స్కిల్ సెయిల్ 2025ను విశాఖపట్నం పోర్ట్ అథార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, పరిశ్రమ రంగ, విద్యారంగ నిపుణులు పాల్గొని నైపుణ్యాభివృద్ధి, వ్యాపారారంభ అవకాశాలు పర్యావరణహిత పోర్టు పరిష్కారాలపై చర్చించారు. సముద్రం రంగ నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడం, సుస్థిరమైన గ్రీన్ పోర్ట్ పద్ధతులను అభివృద్ధిపరచడం, సృజనను వెలికితీసే స్టార్ట్ అప్‌లకు ప్రోత్సాహం అందించడం ఈ కార్యక్రమం ఉద్ధేశ్యమని వీపీఏ చైర్‌పర్సన్ డా ఎం.అంగముత్తు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "వికసిత్ భారత్ 2047" దృష్టికోణానికి అనుగుణంగా తక్షణ దీర్ఘకాలిక ప్రణాళికలను వివరించారు. విశాఖపట్నం సముద్రరంగంలో అపారమైన అవకాశాలను కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే, మంత్రిత్వశాఖ చేపడుతున్న పథకాలను వినియోగించుకొని, విశాఖపట్నంను దేశంలో అగ్రగామి సముద్ర, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా మార్చే దిశగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోర్టు అభివృద్ధి కార్యక్రమాలకు చురుకైన మద్దతు ఇస్తోందని అన్నారు.

విశాఖపట్నంను నౌకాయాన రాజధానిగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చి దిద్దుతుందని తెలిపారు.

reinforcing India's vision of integrating skill development & maritime growth.

